ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 07.07.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు జకర్తాలో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతోతో చర్చలు జరపనున్నారు.

2. దేశంలో ప్రతి ప్రాంతంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఐదు సహకార సంఘాలను గుర్తించి, వాటిని గౌరవించడానికి ఒక ర్యాంకింగ్ విధానాన్ని ప్రకటించినట్లు కేంద్ర హోం సహకార మంత్రి అమిత్ షా పేర్కొన్నారు.

3. భారత నౌకాదళం తన ఆరవ ప్రాజెక్ట్ 17A స్వదేశీ స్టెల్త్ ఫ్రిగేట్ మహేంద్రగిరి F38ని శనివారం విశాఖపట్నంలో జలప్రవేశం చేయిస్తుంది.

4. FIFA వరల్డ్ కప్ ఫుట్‌బాల్‌లో, రౌండ్ ఆఫ్ 16 లో గెలిచి స్పెయిన్, ఇంగ్లండ్ క్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించాయి.

------------------------------

**PM MODI – INDONESIA PREZ**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు జకర్తాలో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతోతో చర్చలు జరపనున్నారు. ఇండోనేషియా అధ్యక్షుడి ఆహ్వానం మేరకు మూడు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం మోదీ నిన్న జకర్తా చేరుకున్నారు. ఒక ప్రత్యేక గౌరవ సంకేతంగా, అధ్యక్షుడు ప్రబోవో స్వయంగా విమానాశ్రయానికి విచ్చేసి ప్రధానమంత్రికి స్వాగతం పలికారు. ప్రధానమంత్రి విమానం ఇండోనేషియా వైమానిక పరిధిలోకి ప్రవేశించిన

తర్వాత ఇండోనేషియా వైమానిక దళానికి చెందిన ఫైటర్ జెట్లు దానికి ఎస్కార్ట్‌గా నిలిచాయి. ఈ స్వాగతం తనను ఎంతగానో ఆకట్టుకుందని అభివర్ణించిన పీఎం మోదీ, తన 2018 పర్యటనలో ఏర్పాటైన భారత్-ఇండోనేషియా 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి' కొత్త ఊపును అందించేలా అధ్యక్షుడు ప్రబోవోతో చర్చలు జరపడానికి తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. జకర్తా చేరుకున్నప్పుడు ప్రదర్శించిన గొప్ప సాంస్కృతిక ప్రదర్శనలను ప్రధానమంత్రి మోదీ ప్రశంసించారు, ఇవి భారతదేశం ఇండోనేషియా మధ్య ఉన్న లోతైన నాగరికత, సాంస్కృతిక ఆధ్యాత్మిక బంధాలను ప్రతిబింబిస్తున్నాయని ఆయన అన్నారు. ఇండోనేషియా విద్యార్థులతో కూడిన సమన్వయ గ్రూప్ ప్రదర్శించిన భరతనాట్యాన్ని కూడా ప్రధానమంత్రి అభినందించారు. తాను బస చేసిన హోటల్‌లో భారతీయ ప్రవాసుల నుండి ఘన స్వాగతం అందుకున్న తర్వాత, ప్రధానమంత్రి పలు సాంస్కృతిక ప్రదర్శనలను వీక్షించారు. వీటిలో రామాయణాన్ని వర్ణించే ఇండోనేషియా యొక్క ప్రసిద్ధ 'వాయాంగ్ కులిత్' షాడో పప్పెట్రీ, ఇండోనేషియా విద్యార్థుల భరతనాట్య ప్రదర్శన త్రిరత్నాలకు నివాళులర్పించే బౌద్ధ భక్తి నృత్యం ఉన్నాయి. జకర్తాలో తనకు లభించిన ఘన స్వాగతానికి భారతీయ సమాజానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ ఆదరణ తనను ఎంతగానో కదిలించిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**NSD**

**----------------------------**

**INDONESIA-AMBASSADOR**

ప్రధానమంత్రి పర్యటన రక్షణ, వాణిజ్యం, ఇంధనం, ఆహార భద్రత, విద్య ఆరోగ్య సంరక్షణ వంటి రంగాలలో పలు ఒప్పందాలకు మార్గం సుగమం చేయనుందని, దీనివల్ల భారతదేశం ఇండోనేషియా తమ 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని' మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నాయని ఇండోనేషియాలో భారత రాయబారి సందీప్ చక్రవర్తి తెలిపారు. ఒక ప్రైవేట్ వార్తా ఛానెల్‌తో మాట్లాడుతూ, ఈ పర్యటన ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుందని, సముద్ర తీర ఆర్థిక సంబంధాలను పటిష్టం చేస్తుందని, అలాగే కొత్తగా అభివృద్ధి చెందుతున్న రంగాలలో పరస్పర సహకారాన్ని పెంపొందిస్తుందని మిస్టర్

చక్రవర్తి ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశం  ఇండోనేషియా మధ్య సంబంధాలు ప్రస్తుతం ఉన్నత పథంలో దూసుకుపోతున్నాయని, ప్రధానమంత్రి పర్యటన ఆ ధోరణిని మరింత బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు.

**S/B - SANDEEP CHARAVERTY**

**NSD**

---------------------------

**AMIT SHAH-COOPERATION**

సంస్కరణలు, డిజిటలైజేషన్  వృత్తిపరమైన నిర్వహణ ద్వారా సహకార ఉద్యమం సరికొత్త విస్తరణ దశలోకి ప్రవేశిస్తోందని కేంద్ర హోం  సహకార శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. సహకార మంత్రిత్వ శాఖ 5వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ప్రతి ప్రాంతంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఐదు సహకార సంఘాలను గుర్తించి, వాటిని గౌరవించడానికి ఒక ర్యాంకింగ్ విధానాన్ని ప్రకటించినట్లు షా పేర్కొన్నారు. రాష్ట్రాలు ఆమోదించిన మోడల్ బైలాస్ ద్వారా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల (PACS) కార్యకలాపాల పరిధిని విస్తరించి, వాటిని బలోపేతం చేసే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయని హోం మంత్రి చెప్పారు. గత ఐదేళ్లుగా 'సహకారం ద్వారా సమృద్ధి' అనే మంత్రాన్ని అనుసరిస్తూ కోట్లాది మంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చినందుకు సహకార మంత్రిత్వ శాఖను అమిత్ షా అభినందించారు. గడిచిన ఐదేళ్లలో సహకార వ్యవస్థను ఆధునిక, పారదర్శక, సాంకేతికతతో కూడిన  పోటీతత్వంతో కూడినదిగా మార్చే దిశగా ప్రశంసనీయమైన పనులు జరిగాయని మరింత వివరించారు.

**S/B – AMIT SHAH**

**NSD**

---------------------------

**GOYAL- LEATHER EXPORT**

సుమారు 4.5 బిలియన్ డాలర్ల ఎగుమతులు చేస్తున్న భారతదేశ లెదర్ ఫుట్‌వేర్ రంగానికి అపారమైన వృద్ధికి అవకాశం ఉందని, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ద్వారా 38 అభివృద్ధి చెందిన దేశాలు తమ మార్కెట్లను మనకు అందుబాటులోకి తెచ్చాయని కేంద్ర వాణిజ్య

పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ఈ దేశాలలో యునైటెడ్ కింగ్‌డమ్ (UK), ఒమన్, యూఏఈ (UAE) ఇతర దేశాలు ఉన్నాయి. న్యూఢిల్లీలో జరిగిన 'కౌన్సిల్ ఫర్ లెదర్ ఎక్స్‌పోర్ట్స్ నేషనల్ ఎక్స్‌పోర్ట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024-25' కార్యక్రమంలో ప్రసంగిస్తూ, ప్రస్తుతం భారతదేశ లెదర్ ఎగుమతుల్లో 77 శాతం కేవలం 15 దేశాలకే పరిమితమవుతున్నాయని ఆయన గుర్తుచేశారు. సాంకేతికతతో కూడిన, ద్విభాషా (బైలింగ్వల్) మేనేజ్‌మెంట్ విద్య అనేది గ్రామీణ-పట్టణ వ్యత్యాసాలను తొలగించడంలో సహాయపడుతుందని, అలాగే ప్రతిభావంతులైన, నిరుపేద విద్యార్థులకు వారి పరిస్థితులతో సంబంధం లేకుండా నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెస్తుందని పీయూష్ గోయల్ మరొక కార్యక్రమంలో తెలిపారు.

**BYTE- PIYUSH GOYAL**

**NSD**

**----------------------------**

**Shri Ram Janmabhoomi**

శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్ ట్రస్ట్ సభ్యుడు డాక్టర్ అనిల్ మిశ్రాల రాజీనామాలను ఆమోదించింది. రామాలయ విరాళాల దుర్వినియోగం ఆరోపణల కేసులో వీరి పేర్లు బయటకు రావడంతో ఇద్దరూ తమ పదవుల నుండి తప్పుకున్నారు. కొత్త నియామకం జరిగే వరకు కృష్ణ మోహన్‌ను తాత్కాలిక జనరల్ సెక్రటరీగా నియమించారు. విరాళాల అక్రమాల ఆరోపణల కేసులో నమోదైన ఎఫ్ఐఆర్ కు ఈయన ఇచ్చిన ఫిర్యాదే ప్రాతిపదికగా నిలిచింది, కాగా ఈ కేసులో ఇప్పటికే ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. ట్రస్ట్ ఒక చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ను నియమించాలని కూడా నిర్ణయించింది అభ్యర్థులను సిఫార్సు చేయడానికి ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ పరిణామంపై మీడియాను ఉద్దేశించి ట్రస్ట్ కోశాధికారి గోవింద్ దేవ్ గిరి మాట్లాడుతూ, ఈ ఎపిసోడ్ వెనుక కుట్ర కోణం ఉండే అవకాశాన్ని తోసిపుచ్చలేమని అన్నారు. విరాళంగా వచ్చిన ఆభరణాలు విలువైన వస్తువులన్నీ సురక్షితంగా ఉన్నాయని, వాటికి సంబంధించిన

సరైన లెక్కలు ఉన్నాయని, అలాగే విరాళంగా వచ్చిన వస్తువుల వివరాలన్నీ ట్రస్ట్ వద్ద అందుబాటులో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

**NSD**

---------------------------

**JAISHANKAR**

కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ బహ్రెయిన్‌లో ఆ దేశ రాజు హమద్ బిన్ ఈసా అల్ ఖలీఫాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై వారు చర్చించారు. జులై 5 నుండి 10 వరకు కువైట్, ఒమన్ దేశాలతో కూడిన తన నాలుగు గల్ఫ్ దేశాల పర్యటనలో భాగంగా... ఖతార్ పర్యటన ముగించుకుని రెండవ విడతగా డాక్టర్ జైశంకర్ బహ్రెయిన్ చేరుకున్నారు.

**NSD**

---------------------------

**NAVY-MAHENDRAGIRI**

భారత నౌకాదళం తన ఆరవ - ప్రాజెక్ట్ 17A స్వదేశీ స్టెల్త్ ఫ్రిగేట్ యుద్ధ నౌకను 'మహేంద్రగిరి' (F38)ని శనివారం నాడు విశాఖపట్నంలో జలప్రవేశం చేయిస్తుంది. ఈ స్టెల్త్ ఫ్రిగేట్‌ను భారత నౌకాదళానికి చెందిన 'వార్‌షిప్ డిజైన్ బ్యూరో' స్వదేశీ సాంకేతికతతో రూపొందించగా, ముంబైలోని 'మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్' నిర్మించిందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. తూర్పు కనుమలలోని కీలకమైన మహేంద్రగిరి పర్వత శ్రేణి పేరును ఈ నౌకకు పెట్టారు. ఈ యుద్ధనౌక భారత సముద్ర తీర చరిత్రలో మరొక గర్వించదగిన అధ్యాయం కానున్నదని  మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ ఫ్రిగేట్ ఆధునిక 'కంబైన్డ్ డీజిల్ ఆర్ గ్యాస్' ప్రొపల్షన్ సిస్టమ్‌తో నడుస్తుంది, ఇది అన్ని రకాల సముద్ర తీర మిషన్లలో అసాధారణమైన సామర్థ్యంతో అత్యంత వేగంగా పనిచేయడానికి సహాయపడుతుంది. 75 శాతానికి పైగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మహేంద్రగిరి, ప్రభుత్వం చేపట్టిన 'ఆత్మనిర్భర్ భారత్' విధానానికి చక్కని ఉదాహరణగా నిలిచింది.

**NSD**

---------------------------

**IMD WEATHER**

గుజరాత్, సౌరాష్ట్ర, కచ్, మధ్య మహారాష్ట్ర  తీరప్రాంత కర్ణాటకలలో ఈ రోజు అక్కడక్కడా అత్యంత భారీ వర్షాలతో పాటు, భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే రెండు రోజుల్లో ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, అంతర్గత కర్ణాటక, మధ్యప్రదేశ్, విదర్భ, సబ్ హిమాలయన్ పశ్చిమ బెంగాల్  సిక్కింలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**NSD**

**---------------------------**

**FIFA WORLD CUP**

ఫుట్‌బాల్‌లో, నిన్న రాత్రి డల్లాస్ స్టేడియంలో జరిగిన రౌండ్ ఆఫ్ 16 పోరులో పోర్చుగల్‌ను 1-0 తేడాతో ఓడించి స్పెయిన్ ఫిఫా ప్రపంచ కప్ క్వార్టర్ ఫైనల్స్‌లోకి దూసుకెళ్లింది. 2010లో దక్షిణాఫ్రికాలో తమ ఏకైక ప్రపంచ కప్ టైటిల్‌ను గెలుచుకున్న తర్వాత స్పెయిన్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోవడం ఇదే మొదటిసారి. నిన్న మెక్సికో సిటీలోని అజ్టెకా స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో మెక్సికోపై 3-2 తేడాతో ఉత్కంఠభరిత విజయాన్ని సాధించి ఇంగ్లాండ్ కూడా క్వార్టర్ ఫైనల్స్‌లోకి దూసుకెళ్లింది.

**NSD**

**---------------------------**

**SJ** **MP-I**

**07/07/2026**

**AMIT SHAH-COOPERATION**

Union Minister for Cooperation Amit Shah has said the Ministry of Cooperation has infused new energy into the lives of nearly 30 crore people associated with the cooperative sector over the past five years.

Addressing the fifth Foundation Day celebrations of the Cooperation Ministry in New Delhi, Mr Shah said the ministry, established by Prime Minister Narendra Modi in 2021, has transformed the cooperative

ecosystem into one that is modern, transparent, technology-driven and competitive.

He said the ministry has identified the key challenges facing the cooperative sector, prepared a comprehensive roadmap for its development and resolution, and introduced reforms that have modernised the entire ecosystem.

He added that when the nation celebrates the centenary of its Independence in 2047, the cooperative movement will serve as the strong foundation of a Prosperous India.

Recalling the creation of the Ministry on July 6, 2021, Amit Shah said the decision ended a 75-year wait for millions of people associated with the cooperative sector.

Mr Shah said the ministry ended decades of neglect faced by the cooperative sector and infused new life into it. He also rejected criticism that the ministry would interfere in the powers of states.

Highlighting the ministry's achievements,Mr Shah said an integrated digital database covering over 8.58 lakh cooperative societies across 30 sectors and 32 crore members has been created.

The database includes information on audit status, turnover, grading and the presence of cooperative institutions across villages, enabling states to identify gaps and strengthen cooperative networks.

He also announced the launch of a national ranking framework under which the top-performing cooperative societies in every sector would be recognised and encouraged.

The Minister said the government has expanded the role of Primary Agricultural Credit Societies (PACS), enabling them to offer over 300 services through Common Service Centres.

He said 55,000 PACS are now providing services including railway ticket booking, birth and death registration, applications for government schemes

and digital payments.

Mr Shah said 39,000 PACS have become Kisan Samriddhi Kendras, more than 600 PACS are operating Jan Aushadhi Kendras, while several others are managing fuel outlets and water supply schemes.

**DD NEWS/0530/HRS**

Prime Minister Narendra Modi will hold talks with Indonesian President Prabowo Subianto in Jakarta today. Mr Modi arrived in Jakarta yesterday on a three-day State Visit at the invitation of Indonesian President. In a special gesture, President Prabowo personally received the Prime Minister at the airport. Indonesian Air Force fighter jets escorted the Prime Minister's aircraft after it entered Indonesian airspace. Describing the welcome as deeply touching, PM Modi said he looked forward to holding discussions with President Prabowo to impart fresh momentum to the India-Indonesia mprehensive Strategic Partnership, which was established during his 2018 visit. Prime Minister Modi praised the rich cultural performances presented during his arrival in Jakarta, saying they reflected the deep civilisational, cultural and spiritual ties shared by India and Indonesia. The Prime Minister also appreciated a Bharatanatyam performance by the Samanvaya Group, comprising Indonesian students. After receiving a warm welcome from members of the Indian diaspora at his hotel, the Prime Minister witnessed a series of performances. These include Indonesia's iconic Wayang Kulit shadow puppetry depicting the Ramayana, a Bharatanatyam recital by Indonesian students and a devotional Buddhist dance paying homage to the Triple Gem (Tiratana). Expressing gratitude to the Indian community, the Prime Minister said he was touched by the warm reception accorded to him in Jakarta. Prime Minister Modi received an enthusiastic welcome from the Indian diaspora upon his arrival at the hotel in Jakarta.

**INDONESIA-AMBASSADOR** India's Ambassador to Indonesia, Sandeep Chakravorty has said that India and Indonesia are poised to elevate their Comprehensive Strategic Partnership as Prime Minister's visit is expected to pave the way for a series of agreements spanning defence, trade, energy, food security, education and healthcare. Speaking to a private news channel, Mr Chakravorty said the visit is expected to further strengthen

bilateral cooperation, reinforce maritime and economic ties, and deepen collaboration in emerging sectors. He said that the relations between India and Indonesia are on an upward swing and in a higher trajectory, and the Prime Minister's visit will reinforce that trend. The ambassador said both countries are expected to announce cooperation initiatives across five key sectors, these include defence and maritime security, trade and investment, food security and fertilizer cooperation, energy security and critical minerals, as well as education and healthcare. Highlighting the close ties between the two countries, Mr Chakravorty said India and Indonesia are strategic partners located very close to each other. He noted that India's Nicobar Islands are just 160 kilometres from Indonesia's Aceh province, reflecting the importance of their maritime relationship in the Indo-Pacific.

**[S/B - SANDEEP CHARAVERTY -**

**GOYAL- LEATHER EXPORT**

Commerce and Industry Minister Piyush Goyal has said that India’s leather and footwear sector, which exports around 4.5 billion dollars, has significant growth potential with 38 developed countries opening their markets through Free Trade Agreements. These countries include the United Kingdom, Oman, the UAE and others. Addressing the Council for Leather Exports National Export Excellence Awards 2024-25 in New Delhi, Mr Goyal added that several countries, including Ecuador, are also keen to conclude Free Trade Agreements with India, creating new opportunities for Indian exporters. Stressing the need to diversify export destinations, he noted that 77 per cent of India's leather exports currently go to just 15 countries. The Minister said the potential extended far beyond footwear to bags, wallets, horse saddles, jackets, clothing and apparel. He said there were few industries with as wide a range of applications as leather, noting that leather was used in almost every aspect of life. Mr Goyal further highlighted the use of leather in upholstery, including furniture and high-end wall coverings, and said the industry catered to a vast range of products and price points.

**BYTE- PIYUSH GOYAL**

The Shri Ram Janmabhoomi Teerth Kshetra Trust has accepted the resignations of General Secretary Champat Rai and Trust member Dr. Anil

Mishra. Both had stepped down after their names surfaced in the alleged Ram Temple donation embezzlement case. Krishna Mohan has been appointed Interim General Secretary until a new appointment is made. His complaint formed the basis of the FIR registered in the alleged donation irregularities case, in which eight people have been arrested. The Trust has also decided to appoint a Chief Executive Officer and has formed a three-member committee to recommend candidates. Addressing the media, Trust Treasurer Govind Dev Giri said the possibility of a conspiracy behind the episode could not be ruled out. He also asserted that all donated ornaments and valuables are safe, properly accounted for, and that details of donated items are available with the Trust.

**<><><>**

External Affairs Minister S Jaishankar met with King Hamad bin Isa Al Khalifa in Bahrain and discussed ways to further strengthen bilateral partnership. Dr Jaishankar arrived in Bahrain from Qatar on the second leg of this four-nation visit to the Gulf, which also includes Kuwait and Oman, from July 5 to 10.

**NAVY-MAHENDRAGIRI** The Indian Navy will commission its sixth Project 17A indigenous stealth frigate, Mahendragiri (F38), at Visakhapatnam on Saturday. Defence Ministry said that the stealth frigate has been designed in-house by the Indian Navy's Warship Design Bureau and built by Mazagon Dock Shipbuilders Limited, Mumbai. The ship has been named after the majestic Mahendragiri mountain range in the Eastern Ghats. The Ministry said it embodies resilience, strength, and unwavering resolve and is now poised to forge a distinguished legacy and add another proud chapter to India's maritime history. The frigate is powered by a modern Combined Diesel or Gas propulsion system, enabling high-speed operations with exceptional endurance across the full spectrum of maritime missions. With over 75 percent indigenous content, Mahendragiri exemplifies the Government's Aatmanirbhar Bharat initiative. The commissioning of Mahendragiri marks another milestone in the successful execution of the Project 17A programme.

**IMD** The India Meteorological Department has issued a red alert for heavy to very heavy rainfall with isolated extremely heavy rainfall over Gujarat, Saurashtra, Kutch, Madhya Maharashtra, Coastal Karnataka for today. The Met department has forecast heavy to very heavy rainfall over Delhi,

Haryana, Chandigarh, Punjab, Bihar, Chhattisgarh, Himachal Pradesh, Uttarakhand, Interior Karnataka, Madhya Pradesh, Vidarbha, Sub Himalayan West Bengal and Sikkim during the next two days.

**FIFA WORLD CUP** In Football, Spain stormed into quarter-finals of FIFA World Cup beating Portugal 1-nil in the Round of 16 clash at the Dallas Stadium last night. Spain advanced to the quarterfinals for the first time since winning its only World Cup title in 2010 in South Africa. Earlier, England also stormed into the quarter-finals with a dramatic 3-2 victory over Mexico at the Azteca Stadium in Mexico city yesterday.